క్లుప్తంగా

అనాథలకు అన్నదానం



ఆహార పొట్లాలు అందజేస్తున్న పారాయణ సేవా సమితి ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు పాత అగనంపూడిలోని బొబ్బ్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం అనాథలు, యాచకులకు అన్నదానం చేస్తున్నారు. దీనిలో భాగంగా చిత్తా లావణ్య పుట్టిన రోజు పురస్కరించుకొని మంగళవారం ఆమె తల్లి సత్య, పద్మ సహకారంతో ఆహార పొట్లాలు, పండ్లు అందించారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీ సేవా సమితి చైర్మన్ చిత్తా రామారావు పాల్గొన్నారు.

వందే భారత్‌కు దువ్వాడలో హాల్ట్ ఇవ్వాలి

అగనంపూడి: దువ్వాడ రైల్వేస్టేషన్‌లో వందే భారత్‌కు హాల్ట్ ఇవ్వాలని కోరుతూ తూర్పు కోస్తా రైల్వే చీఫ్ ప్లానింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టు మేనేజర్ దిబ్బంజన్ రాయ్‌కు రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్ వినతిపత్రం అందజేశారు. అలాగే దువ్వాడ మీదుగా ప్రయాణం చేసే రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దువ్వాడ యూజర్ల సంఘం ప్రతినిధి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విఘ్నాధిపతికి పూజలు



లంకెలపాలెంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మంగళవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ప్రసాదంఅందించింది. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఇప్పికొండ మహాలక్ష్మినాయుడు, నాయకులు సుందరపు అప్పారావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్, గెంజి సురేష్ పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు



స్టీల్‌ప్లాంట్ జీఎం వీరేశం దంపతులతో తెలంగాణ ఉద్యోగులు

ఉక్కునగరం: విధి నిర్వహణలో ఉద్యోగులు చేసే సేవలే గుర్తింపు తెస్తాయని స్టీల్‌ప్లాంట్ తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్. కుమారస్వామి అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన జనరల్ మేనేజర్ ఎస్. వీరేశం, స్వరూప దంపతులను మంగళవారం సీ భవన్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా విశాఖ ఉక్కులో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి కర్మాగారం ప్రగతికి వీరేశం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి జి. ఆనంద్, సంఘం ప్రతినిధులు మోహన్‌రావు, జి. మల్లేశం, బి. వెంకటేశ్వర్లు, శ్రవణ్‌కుమార్, టి. ప్రభాకర్, సిహెచ్. రవికుమార్, చంద్రమౌళి, వేణుగోపాల్, అర్జునకుమార్ చంద్రకిరణ్, రంజిత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణవానిపాలెంలో అన్న సమారాధన



వడ్డన చేస్తున్న నర్సింగరావు తదితరులు

గాజువాక: వినాయక ఉత్సవాల్లో భాగంగా స్థానిక పాతకర్ణవానిపాలెం దరి శ్రీకృష్ణదేవరాయనగర్‌లోని మంగళవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు కరణంరెడ్డి నర్సింగరావు ప్రారంభించారు. సుమారు మూడువేల మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు రాంబాబు, సలాది వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మహానేతా.. మనసా స్మరామి

వైఎస్సార్‌కు ఘన నివాళి • విస్తృతంగా సేవా కార్యక్రమాలు



మిందిలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు



తుంగ్లాంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ చందు తదితరులు



పెదగంట్యాడ జంక్షన్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న తిప్పల నాగిరెడ్డి, తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు

గాజువాక: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా దూరమైనా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో జీవించే ఉన్నారని మాజీ ఎమ్మెల్యేలు తిప్పలనాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పలదేవన్‌రెడ్డి పేర్కొన్నారు. మహానేత 16వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు గాజువాక నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

• వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాతగాజువాక జంక్షన్‌లో వైఎస్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, నాయకులు ఎస్ఎండీ గౌస్, పల్లా సురేష్, భూపతిరాజు శ్రీనివాసరాజు, ధర్మాల శ్రీను, మంత్రి శంకరనారాయణ, గొందేశి శ్రీనివాసరెడ్డి, షౌకత్ అలీ, జీలకర్ర నాగేంద్ర, బొడ్డ గోవింద్, కటికల కల్పన, పల్లా పెంటారావు, చిత్రాడ వెంకట రమణ, తిప్పల స్వాతి, సత్యవతి, బేగం తదితరులు పాల్గొన్నారు.

• 68వ వార్డు మింది గ్రామంలో వైఎస్ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహానేత విగ్రహానికి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుడివాడ రామ్మూర్తి, సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

• 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కొత్తగాజువాక జంక్షన్‌లోని వైఎస్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెదిరెడ్ల ఈశ్వరరావు, కుప్పిలి సత్యనారాయణ, జగదీష్‌రెడ్డి, మాతా రమణ, ఫజిల్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

• 69వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోగాది సన్నీ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాకి అప్పలరెడ్డి, అంగ బాబూరావు, కమరున్నీషా బేగం, పూజ, శ్రీనివాసరెడ్డి, కొల్లి సత్యం, కొల్లి వినోద్‌రెడ్డి, కొల్లి కుంచారావు, మద్ది ముసిలిరెడ్డి, మద్ది గోవిందరెడ్డి, గొన్నాబత్తుల గుర్నాథరావు, నీలాపు వీరబాబు, జి.పోలారావు పాల్గొన్నారు.

• 70వ వార్డు డ్రైవర్స్ కాలనీలో వైఎస్ విగ్రహం వద్ద వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు తదితరులు నివాళులర్పించారు. నాయకులు కొణతాల రాము, పాలఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, బాబులునాయుడు, చట్టి అప్పలరాజు, ఐఎస్ఎన్ రాజు, నీలకంఠం, పల్లా రమణ, ఆచారి, నాని, దొరబాబు, ఈశ్వరరావు, సత్యం, రామాచారి, సుధాకర్, సత్యనారాయణ, గోపి, ధోని, నందు, శ్రీను, రాళ్ల రాములమ్మ, రాజ్యవరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

పెదగంట్యాడ: పేదల పెన్నిధి.. అపర భగీరథుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.పెదగంట్యాడ జంక్షన్‌లో 75వ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి హాజరై వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలతో ఎంతోమందికి జీవితాలు ఇచ్చారన్నారు. 108, 104 అంబులెన్సులను ప్రవేశపెట్టి వేలాది ప్రాణాలు కాపాడారన్నారు. కార్యక్రమంలో 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాసరావు, నాయకులు మార్టుపూడి పరిదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి, కొయ్య భారతి, పైడిరెడ్డి,వెంపాడ అప్పారావు, గొందేశి పెదరెడ్డి, గొందేశి నాగిరెడ్డి, సంపంగి ఈశ్వరరావు, పిట్టారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గొందేశి సుమన్‌రెడ్డి, అన్నవరం, కాకినాడ పెంటారావు, వెంకటేష్, ఎస్, రాజారావు పాల్గొన్నారు.

• 76వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మంత్రి శంకరనారాయణ నడుపూరు గాంధీపార్కులో వైఎస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు తలారి నాగేశ్వరరావు, సన్నీ, తాతారావు, రామ్మోహన్‌రావు, గొంప రామారావు, బ్రహ్మారెడ్డి, రమణ, చిన్నారావు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

• జీవీఎంసీ 65వ వార్డు పరిధి కేఎల్‌రావు నగర్‌లో వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గాలినాయుడు, నూకరాజు, నల్ల శ్రీనివాస్, ఆర్ అప్పలరాజు, డీవీ రమణారెడ్డి, నమ్మి ప్రసాద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

85, 88 వార్డుల్లో..

అగనంపూడి: అగనంపూడి కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి 85వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ (పూర్ణ)నివాళులర్పించారు. అనంతరం అగనంపూడి ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, నక్కా రమణబాబు, కొలిపాక అప్పారావు, గుర్రం శ్రీను, బోర సోమునాయుడు, యలమంచిలి చిన అప్పారావు, పట్టా రామకృష్ణ, కొశిరెడ్డి రమణారావు పాల్గొన్నారు.



66వ వార్డులో పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఇమ్రాన్ తదితరులు

• 88వ వార్డు వెదుళ్లనరవ, దువ్వాడ సెక్టార్-1లలో వైఎస్సార్ విగ్రహాలకు వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మాజీ కార్పొరేటర్ చొప్పా నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సర్వసిద్ధి బొరయ్య నాయుడు, చట్టి తాతారావు, శేఖరమంత్రి శ్రీనివాసరావు, పల్లా చిన్నా, లాలం శ్రీను, మాటూరి అప్పారావు, వీటీఆర్, సర్వసిద్ధి శ్రీను, శనివాడ రాము, పత్తిరాము, దుక్క నాగరాజు పాల్గొన్నారు.

జోహార్ రాజన్నా..

కూర్మన్నపాలెం: వడ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇల్లపురాము ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పలనాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని మహానేత వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు, రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉరుకూటి రామచంద్రరావు, నాయకులు పి.వేణు, తాతారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

• 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి వార్డు సీనియర్ నాయకుడు కోమటి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోదినాయుడు, పెంటారావు, ఈశ్వరరావు, కోమటిరమాదేవి పాల్గొన్నారు.

• కూర్మన్నపాలెం కూడలిలోని వైఎస్ విగ్రహానికి ప్రగడ శ్రీనివాస్, దామోదర్, దానప్పలు, వెంకటరమణ, బొడ్డ గోవింద్ తదితరులు నివాళులర్పించారు.

• 86వ వార్డు రాజీవ్‌నగర్‌లో వైఎస్ విగ్రహానికి వార్డు నాయకులు చేగొండి శ్రీనివాసరావు , భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టిదేముడు, రత్నం, శ్రీనివాస పట్నాయక్ నివాళులర్పించారు.

జనం గుండెల్లో చెరగని ముద్ర

ఉక్కునగరం: తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ 78వ వార్డు అధ్యక్షులు రావాడ శివ కొనియాడారు. పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్. రమేష్‌కుమార్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో కనికెళ్ల అమ్మాజి, రాజ్‌కుమార్, సన్యాసినాయుడు, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, దేవుళ్లు, రామకృష్ణ పాల్గొన్నారు.



వడ్లపూడిలో చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి , చింతలపూడి



76వ వార్డు నడుపూరులో వైఎస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మంత్రి శంకరనారాయణ



కేఎల్‌రావు నగర్‌లో వైఎస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డీవీ రమణారెడ్డి తదితరులు



స్టీల్‌ప్లాంట్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు శివ, నాయకులు



వైఎస్సార్‌టీయూసీ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి

• స్టీల్ వైఎస్సార్‌టీయూసీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వై. వరలక్ష్మి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశాఖ ఉక్కు విస్తరణ, నిర్వాసితుల ఆర్ కార్డుల వారసత్వ బదిలీ వంటి కార్యక్రమాల ద్వారా రాజశేఖరరెడ్డి విశాఖ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎం.ఎస్.రెడ్డి, బిషాయ్, పిట్టారెడ్డి, శీనా నాయక్, కోటి, రవి, శశిభూషణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

• స్టీల్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి మంత్రి రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు.



రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న 85వ వార్డు అధ్యక్షుడు పూర్ణ తదితరులు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ కార్పొరేటర్ నాగరాజు, మహలక్ష్మినాయుడు



87వ వార్డు పార్టీ కార్యాలయంలో ..



కూర్మన్నపాలెంలో వైఎస్ విగ్రహానికి నివాళులు



86వ వార్డు రాజీవ్‌నగర్‌లో ..

ఆటో కార్మికుల ఆందోళన



పాతగాజువాక జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు

19న చలో విజయవాడ

గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని విశాఖ ఆటో, రిక్షా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతంలోని 86 ఆటో స్టాండ్‌ల కార్మికులు పాతగాజువాకలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు వల్ల రాష్ట్రంలో 45 లక్షల మంది ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఉచిత బస్సు పథకంపై ప్రజా సంఘాలు, ఆటో యూనియన్ నాయకులతో మాట్లాడి వారి ఉపాధి దెబ్బ తినకుండా ఉండేటట్టు చేస్తామని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పారన్నారు. అయితే ఎవరితో కనీసం చర్చించకుండా ఈ పథకాన్ని తీసుకురావడంతో ఆటోరంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడ్డ రెండు కోట్ల మందికి అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికే భేరాలు లేక, ఫైనాన్స్ కట్టలేక అతలాకుతలమవుతున్న ఆటోరంగంపై ఉచిత బస్సు తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పై ఈనెల 19న చలో విజయవాడ కార్యక్రమం తలపెట్టామని, కార్యక్రమాన్ని ఆటో కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి ఎం.రాంబాబు, ఆటో యూనియన్ నాయకులు జి.నాయుడు, డి.శ్రీనివాస్, సతీష్, నరేష్, డి.రమణ, బంగారునాయుడు, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగుల సమస్యలపై వినతి

ఉక్కునగరం: ఉక్కు అధికారుల సంఘం (సీ) నాయకులు ఎంపీ శ్రీభరత్‌ను మంగళవారం సాయంత్రం కలిసి సమస్యలను వివరించారు. సీ ప్రధానకార్యదర్శి కె.వి.డి. ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. శ్రీనివాస్ తదితరులు వినతిపత్రం అందించారు. ముడిసరకు పూర్తిస్థాయిలో లేకుండా మూడో బ్లాస్ట్‌ఫర్నేస్ ప్రారంభించడం సరికాదని చెప్పినా వినకుండా ప్రారంభించడంతో ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరిగి పోయిందన్నారు. ఇప్పుడు నష్టాలు వస్తున్నాయని జీతాలు చెల్లించడం లేదని చెప్పడం సమంజసం కాదని వివరించారు. ఈనెల వేతనంతో కలిపి మొత్తం 430 శాతం జీతం పెండింగ్‌లో పెట్టడం అన్యాయమన్నారు. యాజమాన్యంతో మాట్లాడి పూర్తి జీతంతో పాటు వేతన బకాయిలు వెంటనే చెల్లించేలా చూడాలని కోరారు.

ఉక్కులో వాహనాల వేగానికి కళ్లెం

30 కి.మీ మించరాదని ఉత్తర్వులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో వాహన చోదకులు గంటకు 30 కిలోమీటర్ల వేగం మించి ప్రయాణించకూడదని ఉక్కు యాజమాన్యం నిర్దేశించింది. ఈ మేరకు ఉక్కు యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల భద్రత కోసం ఇప్పటికే ప్లాంట్ లోపల అనేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. విధుల ప్రారంభం వేళల్లో అధిక వేగంతో వాహనాలు ప్రయాణించడం గమనించినట్టు పేర్కొన్నారు. వేగ నియంత్రణపై పలు భద్రతా సమావేశాల్లో ఉద్యోగులకు పలు సూచనలు చేసినట్టు తెలిపారు. అయినా కొంతమంది వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్టు భద్రత సిబ్బంది గుర్తించారని.. ఇకపై అపరిమిత వేగంతో ప్రయాణిస్తే భద్రతా అధికారులు, హోంగార్డులు ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నైపుణ్యం ఉంటే రాణింపు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న విజ్ఞాన్ కళాశాల, నాస్కామ్ ప్రతినిధులు

అగనంపూడి: నైపుణ్యం ఉంటే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని నాస్కామ్ డైరెక్టర్ వి.ఉదయ్ శంకర్ అన్నారు. నైపుణ్యాభివృద్ధి మెరుగుదల, పరిశ్రమలతో అనుసంధానంపై విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, నాస్కామ్ సంస్థలు పరస్పర ఒప్పందం చేసుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుంధతి, డీన్ మనేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం

దాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అజస్ర దీపారాధన, మృత్సంగ్రహణం, అంకురారోపణ, నీరాజన మంత్ర పుష్పం జరిపారు.

హోమాలు.. దీపారాధనలు



దీపారాధనలో మహిళలు



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

పెదగంట్యాడ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి విశేష పూజలు చేస్తున్నారు. జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులో సీజీ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపం వద్ద మంగళవారం దీపారాధన చేశారు. శివలింగం.. ఓం, వినాయకుడు,స్వస్తిక్ రూపాల్లో దీపాలు వెలిగించారు. పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలంకరణలో పాల్గొన్నారు.అనంతరం ప్రసాదాల వితరణ చేశారు.

• నడుపూరు సంకటమోచన గణపతి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్వామి దుర్గా గణపతి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం గణపతి హోమం ఆలయ అర్చకుల పర్యవేక్షణలో నిర్వహించారు.